దశమహావిద్యలు - 7

# శ్రీ ధూమావతీ సాధన

## జప - హోమ విధానం





కుర్తాళం శంకరాచార్య, జగద్గురు

శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీస్వామి వారి ఆశీస్సులతో...

సంకలనం : డాక్టర్ జయంతి చక్రవర్తి

అం ఆ

గం గణపతయే నమః

# శ్రీ ధూమావతీ సాధన

## జప-హోమ విధానం



కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు - జగద్గురువులు

**శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ స్వామి వారి**

ఆశీస్సులతో...

సంకలనం

**డాక్టర్ జయంతి చక్రవర్తి**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**

విజయవాడ

**శ్రీ ధూమావతీ సాధన** జప-హోమ విధానం

**సంకలనం :**

**డాక్టర్ జయంతి చక్రవర్తి**

**విజయవాడ. సెల్ : 9390 526272**

**వెల : రూ. 50/-**

**డి.టి.పి. :**

**సుధాప్రింటింగ్ వర్క్స్**

**విజయవాడ. 0866-6626233**

**ముఖచిత్రం :**

ఇర్ఫాన్

**ప్రథమ ముద్రణ : 2012**

**ప్రచురణ :**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**

**30-17-3ఎ, వారణాసి వారి వీధి, విజయవాడ -2.** Ph : 2444156

అన్ని ప్రముఖ పుస్తకాల
షాపులలో మరియు
విశాలాంధ్ర
అన్ని బ్రాంచిలలో
లభించును

Sole Distributors

**SAI VENKATESWARA BOOK DEPOT**
# 26-27-77, Opp. Bata Showroom
Gandhinagar, VIJAYAWADA - 520003.
Ph : (0866) 2570192

**SAI VENKATESWARA BOOK DEPOT**
Plot No.3, 103, #2-4-1085, Sai Lakshmi Niketan,
Opp. St. Of Rama Krishna Hospital,
Kachiguda, NimboliAdda, Hyderabad - 27.
Ph : (040) 65528228, Fax. 24745257, Cell : 9346771314.

We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and ominissions. If you bring them to our notice we shall correct them in our next edition All disputes are subject to Vijayawada Jurisdiction only.



His Holiness - Jagadguru

# SRI SIDDESWARANANDA BHARATI SWAMY

*Siddeswari Peetadipati - Curtallam*


Mounaswamy Mutt,
Curtallam - 627 802
(Via Tenkasi),
Thirunelveli (Dt).
TAMILANADU.
Ph : 04633 - 222707

పరమహంస, పరివ్రాజకాచార్య, జగద్గురు
**శ్రీ సిద్ధేశ్వరానందభారతీస్వామి**
సిద్ధేశ్వరీ పీఠాధిపతి - కుర్తాళం

**Camp Office :**
B1-C40, Kaallpeetam Street,
4th Line, Ravindra Nagar,
GUNTUR - 522 006.
Andhra Pradesh
Ph: 0863-2231625, 2256666


## ఆశీర్వాద శ్రీముఖం

శ్రీ జయంతి చక్రవర్తి సారస్వత రంగంలో, మంత్రసాధన మార్గంలో చిరకాలంగా నిష్ఠతో కృషి చేస్తున్న తరుణుడు. ఇప్పుడితడు తలపెట్టిన పని సామాన్యమైనది కాదు. దశమహావిద్యలకు ఒక్కొక్కదానికి ఒక్కో పుస్తకం తయారు చేయమంటే చాలా శ్రమతో కూడిన పని. అయినా పట్టుదల గలవాడు గనుక సాధించగలడని భావిస్తున్నాను.

ఇతను సంకలనం చేసిన ఏడవ గ్రంథం శ్రీ ధూమావతీ దేవి మీద. ఈ విద్యల మీద ఇటీవలనే తెలుగులో గ్రంథాలు వస్తున్నవి. ఎన్నో పుస్తకాలు చదివి ఎంతో విషయసేకరణ చేసి వీలైనంత వరకు సమగ్రంగా, సంపూర్ణంగా నిర్మించాలని ప్రయత్నం ఇందులో స్పష్టంగా కనిపిస్తున్నది. శ్రీ ధూమావతీ మంత్రములలోని వైవిధ్యము, పూజాహోమ విధానములు విశదంగా ఉన్నవి. దీనిలో ఇచ్చిన హోమప్రక్రియ అందరు దేవతలకూ ఉపయోగిస్తుంది. ఉపాసకులకు ఉపయోగించే మంచి గ్రంథం రచించినందుకు రచయితను అభినందిస్తూ అభీష్టసిద్ధి లభించాలని ఆశీర్వదిస్తున్నాను.

నారాయణ స్మరణతో...

సిద్ధేశ్వరానంద భారతీ స్వామి

# కృతజ్ఞతలు

మా గురువర్యులు-మంత్రశాస్త్ర మహోదధి,జగద్గురు **శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి** వారు దశమహావిద్యలు పేరుతో ఒక గ్రంథాన్ని రచించారు. అలాగే గోరఖ్‌పూర్ గీతాప్రెస్‌వారు కూడా దశమహావిద్యల గురించిన సమాచారాన్ని సంక్షిప్తంగా వర్ణచిత్రాలతో ముద్రించారు. వీరితో పాటు **కొమరవోలు వెంకట సుబ్బారావు** గారు ఎంతో పరిశోధన చేసి శ్రీదశమహావిద్యలు అనే బృహద్గ్రంథాన్ని రచించగా, **దేవరకొండ శేషగిరిరావు** గారు కూడా దశమహావిద్యల మీద మరొక గ్రంథాన్ని అందించారు. వీరందరికీ ముందుగా కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకుంటున్నాను.

అలాగే ఈ గ్రంథాల ప్రచురణకు ముందుకువచ్చిన ఆస్తిక వరులు సాహిత్యాభిమానులు **శ్రీ ఇమ్మడిశెట్టి రామ్‌కుమార్** గారికి హృదయపూర్వక అభివాదాలు తెలియజేస్తున్నాను.

ఈ గ్రంథ రచనకు ప్రోత్సహించిన మిత్రులు విశ్వమాత ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ శ్రీ **నిడుమోలు రమాసత్యనారాయణ** గారికి, మిత్రులు **డాక్టర్ సత్రీ, శ్రీ వేదాంతం సార్వభౌమ శ్రీ వలివేటి శివరామకృష్ణ, శ్రీ తల్లాప్రగడ రవికుమార్** గారికి, ఈ గ్రంథంలోని చిత్రాల విషయంలో సహకరించిన **శ్రీజూపూడి కాశీవిశ్వేశ్వర శర్మ** గారికి అభినందనలు.


## శ్రీ స్వయంసిద్ధ కాళీ పీఠం చిరునామా

**శ్రీ స్వయంసిద్ధకాళీపీఠం**
బి. 1, సి. 40, 4వలైను,
కాళీపీఠంరోడ్, రవీంద్రనగర్
కొత్తపట్టాభిపురం. **గుంటూరు-522006**
ఫోన్: **0863-2231625, 2256666**

**శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామివారి**
వ్యక్తిగత సహాయకులు
**శ్రీ మూర్తిగారు : 094402 08103**

# ఉపోద్ఘాతం

**శ్రీమాత్రే నమః**

**పూ**జకోటి సమంస్తోత్రం, స్తోత్రకోటి సమం జపం, జపకోటిసమం హోమం, హోమకోటి సమం ధ్యానం ధ్యానకోటి సమం లయం అని శాస్త్రవచనం. మనందరికీ పూజలు స్తోత్రాలు చేయటం వచ్చు. ఎంతో కాలంగా ఎందరో భక్తులు తమతమ ఇష్టదైవాలకి శక్త్యానుసారం పూజలు స్తోత్రాలు చేస్తున్నారు. వీటికి తగ్గ ఫలితాలు పొందుతున్నారు. అయితే మంత్రశాస్త్రం, జపహోమాల వల్ల మాత్రమే సాధకులకి దేవతానుగ్రహం త్వరగా లభిస్తుందని చెబుతుంది. అందుకే సాధకులు కేవలం పూజా స్తోత్రాలు కాకుండా తమ ఇష్టదేవతల్ని జప-హోమ విధానాల ద్వారా సంతృప్తిపరిచి వారి కటాక్షాన్ని పొందవలసిందిగా మనవి.

ఈ కలియుగంలో అత్యంత శీఘ్రంగా అనుగ్రహానిచ్చేవి దశమహావిద్యలు. ఈ దేవతల మూలమంత్రాలను జపహోమ విధానం ద్వారా ఉపాసిస్తే సాధకులు తమ కామ్యాల్ని సులభంగా పొందగలరు.

ఈ దశమహావిద్యలలో ఒక్కొక్కరికి ఒక్కోవిద్యపై అభిమానం ఉంటుంది. అందుకే ఒక్కో మహావిద్యకు సంబంధించి పూర్తి సమాచారాన్ని జపహోమవిధానంతో సహా అందిస్తే సాధకులకి ప్రయోజనకరంగా ఉంటుందని భావించి మా గురుదేవులు శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి వారికి విన్నవించగా వారు ఎంతో దయతో మంచి ఆలోచన వెంటనే ప్రారంభించమని ఆదేశాన్నిచ్చారు.

శ్రీ స్వామివారి ఆదేశం ప్రకారం దశమహావిద్యలు అనే పేరుతో పది దేవతలకు సంబంధించి పది పుస్తకాలు వెలువరించాలని ఒక ప్రణాళిక రూపొందించుకున్నాను. ఆ ప్రణాళికలో భాగంగా ఏడవ గ్రంథమైన

శ్రీ ధూమావతీసాధన అనే ఈ పుస్తకంద్వారా శ్రీ ధూమావతీ దేవి గురించి, వివిధ రకాలైన ధూమావతీ మంత్రాలు గురించి, వాటి సాధనా పద్ధతుల గురించి, శ్రీ ధూమావతీ అష్టోత్తర, సహస్రనామాలు, కవచ హృదయ స్తోత్రాలు వివిధ తంత్ర గ్రంథాల నుండి సేకరించిన సమాచారాన్ని ఒక సంకలనంగా రూపొందించి మీకందిస్తున్నాను.

ఈ సంకలనంలో సాధనకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని వీలైనంత సమగ్రంగా ఇచ్చే ప్రయత్నం చేసాను. మరిన్ని వివరాలు కావాలనుకునే సాధకులు మంత్రమహార్ణవం, మంత్రమహోదధి, శారదా తిలకం గ్రంథాలను పరిశీలించవచ్చు.

సాధకులు దశమహావిద్యలలోని ఏదేవత మంత్రాన్నైనా ఉపదేశం పొందాలనుకున్నా, వీటి సాధనలో ఏమైనా సందేహాలు, సంశయాలు, కలిగినా మంత్రశాస్త్ర మహోదధి. దశమహావిద్యా సిద్ధపురుషులు అయిన కుర్తాళం పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామివారిని స్వయంగా సంప్రదించి తమ సందేహాన్ని నివృత్తిచేసుకోవచ్చు.

మంత్రసాధకులకు తగిన మార్గదర్శకం చేయటంలో శ్రీస్వామివారు అందరికీ సహకరిస్తారు. కనుక సాధకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మంత్రసిద్ధులు కావలిసిందిగా కోరుతూ అందరికీ శ్రీ ధూమావతీదేవీ దివ్యానుగ్రహం లభించాలని ఆశిస్తూ...



**నమస్కారాలతో....**

**డా॥ జయంతి చక్రవర్తి**



# దశమహావిద్యలు

**సృ**ష్టి స్థితిలయకారిణి అయిన ఆదిపరాశక్తి లోకాల్ని పాలించటానికి శ్రీదుర్గాదేవి, శ్రీలక్ష్మిదేవి, శ్రీసరస్వతీదేవి, శ్రీగాయత్రీదేవి, శ్రీరాధాదేవి అనే ఐదు అవతారాల్ని ధరించిందని, వీటినే పంచప్రకృతి స్వరూపాలంటారని బ్రహ్మవైవర్త మహాపురాణం చెబుతుంది. అలాగే ఇదే పురాణంలో జగన్మాత ఎన్నో అంశావతారాల్ని కూడా ధరించిందని చెప్పబడగా, శ్రీఆదిశక్తి అవతారాలు ఇంకా ఎన్నో వున్నట్లుగా వివిధ పురాణాలు పేర్కొంటున్నాయి. ఇలా జగన్మాత ధరించిన అన్ని రూపాల్లో "దశమహావిద్యలు" అనే పది రూపాలు ఎంతో విభిన్నమైనవిగా, విశిష్ఠమైనవిగా లోకంలో ప్రసిద్ధిపొందాయి. ఆసేతుశీతాచలం ఎందరో తంత్ర సాధకులు, దక్షిణాచార, వామాచార పద్ధతుల్లో తమతమ సంప్రదాయం ప్రకారం ఈ దశమహావిద్యల్ని ఉపాసిస్తూ ఆ దేవతల అనుగ్రహాన్ని పొందుతున్నారు. ఇంతటి ప్రఖ్యాతి కలిగిన ఈ దశమహావిద్యలు ఎవరు, ఎలా ఆవిర్భవించారు అన్న విషయాలు గురించి వివిధ పురాణాలు వివిధ రకాలుగా చెప్తాయి.

## దశమహావిద్యల ఆవిర్భవం

దశమహావిద్యలు ఎవరు? వారి పేర్లు ఏమిటి? అనే విషయం గురించి శాక్తసంగమ తంత్ర గ్రంథం ఇలా చెబుతుంది.

**కాళీ తారా మహావిద్యా షోడశీ భువనేశ్వరీ ।**
**భైరవీ ఛిన్న మస్తా చ విద్యాధూమావతీతధా ॥**
**బగళా సిద్ధ విద్యా చ మాతంగీ కమలాత్మికా ।**
**ఏతాఏవ మహావిద్యాః సిద్ధ విద్యాః ప్రకీర్తితాః ॥**

కాళీ, తార, షోడశీ, భువనేశ్వరీ, భైరవీ, ఛిన్నమస్తా, ధూమావతీ, బగళాముఖీ, మాతంగీ కమలాత్మికా. అనేవి దశమహావిద్యల నామాలు.

## శ్రీ దేవీభాగవతం

ఈ దశమహావిద్యల ఆవిర్భావం గురించి శ్రీ దేవీభాగవతంలో ఒక కథనం ఉంది. పూర్వం దుర్గముడనే రాక్షసుడు అన్నిలోకాల్ని ఆక్రమించి దేవతలందర్నీ స్వర్గంనుంచి తరిమేయగా, ఆ అసురుడి బాధలు భరించలేని దేవతలంతా జగన్మాతను చేరి ఆమెకి తమ కష్టాలన్నీ విన్నవించారు. వారి బాధలు విన్న జగన్మాత శాకాంబరిగా మారి ముందువారి ఆకలి బాధలు తీర్చింది. ఆ తరువాత లోకాల్ని కాపాడాలని దేవతల్ని ఉద్ధరించాలని దుర్గముడితో యుద్ధానికి ఉపక్రమించింది. దేవీ దుర్గముల మధ్య భయంకరంగా యుద్ధం కొనసాగుతున్న సమయంలో దేవి శరీరం నుంచి అకస్మాత్తుగా

**కాళికా తారిణీ బాలా షోడశీ రమా ।**
**బగళాచైవ మాతంగీ తథా త్రిపుర సుందరీ ॥**
**కామాక్షీ తులజా దేవీ జంభినీ మోహినీ తథా ।**
**ఛిన్నమస్తా గుహ్యకాళీ దశసాహస్ర బాహుకా ॥**

కాళీ, తారా, బాలా, షోడశీ, రమా, బగళాముఖి, మాతంగి, త్రిపురసుందరి కామాక్షి, తులజాదేవి, జంభినీ, మోహినీ, ఛిన్నమస్తా, గుహ్యకాళీ, దశసాహస్ర బాహుకా అని పంచాదశ (15) శక్తులు ఆవిర్భవించాయని ఇందులో చెప్పబడిది.

## శివపురాణం

ఈ దశమహావిద్యల ఆవిర్భావ కథనాన్ని శివపురాణంలోని ఉమాసంహిత మరోలా వివరిస్తుంది.

**ఏతస్మిన్నంతరే తస్యాః శరీరాద్రమ్య మూర్తయః ।**
**కాళీ తారా ఛిన్నమస్తా శ్రీ విద్యా భువనేశ్వరీ ॥**

**భైరవీ బగళా ధూమ్రా శ్రీమత్త్రిపుర సుందరీ ।**
**మాతంగీ చ మహావిద్యా నిర్గత దశ సాయుధాః ॥**
**తతో మాతృగణైర్యుద్ధం ప్రావర్తత భయంకరం ।**

*(ఉమాసంహిత , శివపురాణం-అధ్యాయం 50)*

పూర్వం దక్షప్రజాపతి ఒక మహాయజ్ఞాన్ని నిర్వహిస్తూ ఆ యాగానికి, సమస్త దేవతల్ని ఆహ్వానించాడు గానీ, తన అల్లుడైన శంకరుణ్ణి, కూతురు సతీ దేవిని ఆహ్వానించలేదట. అయితే ఇతరుల ద్వారా తండ్రి చేస్తున్న యాగం గురించి తెల్సుకున్న సతీదేవి. ఆ యాగాన్ని చూడాలని కోరుకుంది. ఇందుకు శంకరుడు ఒప్పుకోలేదు. పిలవని కార్యానికి వెళ్ళటం మంచిది కాదు. అవమానం పాలవుతాం అని సతీదేవికి ఎంతో నచ్చచెప్పాడు. అయినా సతి వినలేదు. ఆమెకి ఎలాగైనా తండ్రి చేసే యాగం చూడాలన్న కాంక్ష మరింతగా పెరిగింది. శివ, సతీదేవిలిద్దరికీ మాటా మాటా పెరిగింది. అంతలో శివుడికి కోపం వచ్చి భయంకరమైన రూపాన్ని ధరించాడు. అదిచూసి సతీదేవికి కూడా బాగా కోపం కలిగి వెంటనే ఆమె కూడా మరింత ఉగ్రరూపిణిగా మారిపోయింది. అంతే లోకాలన్నింటినీ దహించేలా ఉన్న ఆ భయంకర కరాళమూర్తిని చూసి శివుడికి నోట మాటరాలేదు. సాక్షాత్తు లయకారుడైన శివుడే చాలా భయపడి అక్కణ్ణుంచి పారిపోదామని పరుగుదీసాడు.

అయితే సతీదేవి కరాళరూపం, శివుణ్ణి వదలదలుచుకోలేదు. వెంటనే తన భయంకర శరీరం నుంచి దశమహావిద్యల్ని ఆవిర్భవింపచేయగా ఆ పది మహావిద్యలు శివుడు ఎటూపారిపోకుండా పది దిక్కుల్లో ఆయన్ని అడ్డుకున్నాయి.

**ఏవం పతిం వీక్ష్య భయాభి భూతం ।**
**దయాన్వితా సాపతి వారణేచ్ఛయా ॥**
**సర్వాసుదిక్షు క్షణమగ్రతః స్థితా**
**తథా చ భూత్వ దశమూర్తయః పరా ॥**

**కాళీ తారా చ లోకేశీ కమలా భువనేశ్వరీ**
**ఛిన్నమస్తా చ షోడశీ చ సుందరీ బగళాముఖీ**
**ధూమావతీ మాతంగీ నామాన్యాసామిమానివై**

ఇలా తన కళ్ళముందు పదిరకాల మహాశక్తులు కనబడటంతో ఎటూ వెళ్ళలేని శివుడు. భయపడుతూ సతీదేవితో ఈ పదిశక్తులు ఎవరు అని ప్రశ్నించాడు. శివుడి పరిస్థితి చూసి జాలిపడి శాంతించిన సతీదేవి ఆయనతో ఓ పరమేశా మీ ఎదురుగా కృష్ణ వర్ణంతో నిల్చున్న మూర్తి కాళిక, మీ పైన నీలవర్ణంతో ప్రకాశించేది తార, మీకు పడమరగా తలలేకుండా కనిపిస్తున్నది ఛిన్నమస్త, మీకు ఎడమవైపు వున్నది భువనేశ్వరి, మీ వెనకాల నిల్చున్నది బగళాముఖి, మీకు ఆగ్నేయ దిక్కులో కనిపించేది ధూమావతి, నైరుతి దిశలో నిలబడింది త్రిపురసుందరి, వాయవ్య భాగంలో కనబడేది మాతంగి, ఈశాన్య భాగాన నిల్చుంది షోడశీ, ఈ విషయాలు చెబుతున్న నేను భైరవిని. మీరు భయపడాల్సిన పనిలేదు. మీకు నా పూర్తి స్వరూపాల్ని దర్శింపచేయాలని ఇలా చేసాను. నా దివ్య శరీరం నుంచి ఉద్భవించిన ఈ దశ మహావిద్యలు ఎంతో గొప్పవి.

**భక్త్యా సంభజతాం నిత్యం చతుర్వర్గ ఫలప్రదాః ।**
**సర్వాభీష్ట ప్రదాయివ్యః సాధకానాం మహేశ్వర ॥**
**మారణోచ్చాటన క్షోభమోహన ద్రావణాని చ ।**
**వశ్య స్తంభవ విద్వేషాద్యభిప్రేతాని కుర్వతే ॥**

ఈ నా దివ్య స్వరూపాల్ని భక్తిపూర్వకంగా ఉపాసించేవారికి ధర్మ అర్థ కామమోక్షాలు లభిస్తాయి. మారణం, ఉచ్చాటనం, మోహనం, స్తంభనం, వశీకరణం, విద్వేషణం వంటి షట్కర్మలు ఈ మహావిద్యలు ద్వారా ప్రయోగించవచ్చు. అని శివుడికి చెప్పింది. ఇలా సతీదేవి ద్వారా దశమహావిద్యల గొప్పదనం లోకానికి తెలిసింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1760](http://kinige.com/kbook.php?id=1760)**

* * *

**Read other books of Dr. Jayanti Chakravarti @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=
Dr.+Jayanti+Chakravarthi&id=522**